# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 30 | జూన్ | 2023 | పేజీలు : 6




## కాంగ్రెస్‌తోనే ప్రగతి సాధ్యం: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**చింతపల్లి జూన్ 29(మనం న్యూస్):**
కాంగ్రెతోనే ప్రగతి సాధ్యమని టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్(జేఆర్‌సీ) కన్వెన్షన్ హాల్లో మనవడు రియాన్ష్ రెడ్డి తొట్టేల (ఉయ్యాల) కార్యక్రమానికీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు. ఈ మేరకురియాన్ష్‌ను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అవినీతిలో కురుకపోయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలని ఆయన కోరారు.ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తూ.....నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న కేసీఆర్ గద్దెదించేందుకు అందరూ కృషి చేయాలన్నారు.

# గాదరి గెలుపు తథ్యం : కేటీఆర్



- ఉద్యమ నాయకుడు కిషోర్‌నే ఆశీర్వదించండి
- నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి రూ.5402.67 కోట్లు
- కాళేశ్వర జలాలతో 1,51,000కు చేరిన సాగు విస్తీర్ణం
- గత పాలనలో గోసపడిన తుంగతుర్తి సెగ్మెంట్ ప్రజలు
- తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన పురోగతే గీటురాయి
- హత్య రాజకీయాలతో అట్టుడికిన నేల ప్రశాంతతకు నిలయంగా మారింది
- ప్రగతి నివేదన సభలో.. మున్సిపల్,ఐటి శాఖ మంత్రి కేటీఆర్

**సూర్యాపేట జూన్ 29 మనం ప్రతినిధిః**
తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుంతుందని ఐటి పురశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ ఏర్పాటు చేసిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రగతి నివేదన సభకు హజరై, అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ..... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల పురోగతి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడాన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే బిఆర్ఎస్ పార్టీ ఆకాంక్ష అని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా దళితుల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకాన్ని తిరుమలగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి 2,223 మంది దళిత కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని గుర్తుచేశారు. గత పాలకుల పాలనలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు గోస పడ్డారని, నేడు సెగ్మెంట్‌లో అభివృద్ధి సంక్షేమానికి రూ. 5402.67 కోట్లను కేటాయించామన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ నాయకత్వంలో నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి సాధించిందని, తుంగతుర్తి సెగ్మెంట్ తెలంగాణ సాయుధ పోరాట గడ్డ అని, సహజవనరులు ఉన్న పురోగతికి నోచుకోలేదని అన్నారు. ఇక్కడ కమ్యూనిస్టు, కాంగ్రెస్, టిడిపి పార్టీల అభ్యర్థులు, ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. 2014 తర్వాత నియోజకవర్గ రూపురేఖలే మారిపోయాయని పలువార్లు ఈనియోజక వర్గంలో పర్యటించిన సిఎం కేసిఆర్ ఉద్యమ కారుడైతేనే ఇక్కడి ప్రజల ఆకాంక్షను తీరుస్తాడని తలచి, ఉద్యమ బిడ్డా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి గాదరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారని పేర్కొన్నారు. కిషోర్ ఎమ్మెల్యేగా గెలిపొందిన నాటినుండి ఈ ప్రాంతం అభివృద్ధికి నాంది పలికిందని, 64 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి రెండు పర్యాయాలు శాసన సభ్యుడిగా ఎన్నికై పదేళ్లలోనే అభివృద్ధి చేసి చూపించాడన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మార్గదర్శకత్వంతోనే పురోగతితో పరుగులు పెట్టిస్తున్నాడన్నారు. కాళేశ్వర జలాలతో ఈ నియోజకవర్గ రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, ఈ ప్రాంతంలో సూమారు 152000 వ్యవసాయ భూమి విస్తీర్ణం పెరిగిందని గుర్తు చేశారు. అంతకుముందు కేటిఆర్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీతో సభ స్తలానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రికేటిఆర్ 40వేల మేజారిటీతో గాదరి కిషోర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్య, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికాయుగేందర్‌తో పాటు యాదాద్రి, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్‌లు, కోదాడ, హుజుర్‌నగర్, నల్లగొండ, నకిరేకల్, మిర్యాలగుడెం, ఆలేరు శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, శానం పూడి సైదిరెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లబోతు భాస్కర్‌రావు, గొగ్గిడి సునీతా, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్ పర్సన్స్, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ గొగ్గిడి మహిందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

రూ. 52 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నూతన మున్సిపాలిటీగా ఏర్పడిన తిరుమలగిరిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటిఆర్ గురువారం శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు, మోడల్‌మార్కెట్ రూ. 2 కోట్లు, అమృత్ పథకం కింద రూ. 30 కోట్లు, ఆడిటోరియం నిర్మాణానికి రూ. 3కోట్లు, డంపింగ్ యార్డ్‌కు రూ. 2కోట్లు, సిసి రోడ్ల నిర్మాణం రూ. 3 కోట్లు, డ్రైనేజీ కాలువలకు కల్వర్టులు రూ. 5 కోట్లు, బతుకమ్మ ఘాట్, కమ్యూనిటీ హాల్స్, సెంట్రల్ లైటింగ్ రూ. 2 కోట్లు, మొత్తం రూ. 52 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**గాదరిని హ్యాట్రిక్ విజయం ఖాయం**

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న యువ నాయకుడు, ఉద్యమ కెరటం, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ను వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి సెగ్మెంట్ ప్రజలు మూడోసారి గెలిపించుకొంటానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి కేటిఆర్ అన్నారు. గురువారం ప్రగతి నివేదన సభలో పాల్గోని మాట్లాడుతూ..... గత పాలనలో హత్యరాజకీయాలతో నెత్తురోడిన నేల గాదరి కిషోర్ పాలనలో ప్రలజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని, సెగ్మెంట్ అభివృద్ధి సంక్షేమమే గాదరికిషోర్ విజయానికి గీటురాయిఅని కొనియాడారు.

## ఆహారాన్ని కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు



**సూర్యాపేట టౌన్ జూన్ 29 మనం న్యూస్ః**
తినే ఆహారపదర్థాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆహార భద్రత, ప్రత్యేక తనిఖీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. గురువారం పట్టణంలోని తిరుమలగ్రాండ్‌లో హోటల్ యజమానులు, నిర్వహకులు, సిబ్బందికి, ఆహర నాణ్యత, కల్తీపై పరిణావమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిలువ ఉంచిన ఆహార పదర్థాలను, ప్రమాణాల మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని, వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు ఎట్టిపరిస్థితిలో వంట చేయకూడదని, వినియోగదారులకు వేడి పదర్థాలను అందించాలని, ఆహారం ఉన్న పాత్రలపై మూతలు ఉండాలని, విధిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని, లైసెన్స్‌లేని ఆహర పదర్థాలను విక్రయం చేస్తే రూ. 50వేల నుండి రూ. 5 లక్షల వరకు జరిమాన విదించబడుతుందన్నారు. లైసెన్స్ నోటిస్ బోర్డులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆహర భద్రత అధికారి కృష్ణమూర్తి, ఆంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

## భారత ప్రధానిని కలిసిన శ్రీకాంత్ రెడ్డి



**ఆత్మకూర్ (ఎం), జూన్ 29 (మనం న్యూస్):**
భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి సందేశం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ వాసి ఆలేరు నియోజకవర్గ ముద్దుబిడ్డ. ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడు తుమ్మల శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానంమేరకు భారత గౌరవ ప్రధాని నరేంద్ర మోడీనీ కలిసే అవకాశం లభించింది. తెలంగాణ తరుపున దేశ ప్రధాని ని కలిసే అవకాశంరావడం సంతోషంగా ఉందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశం

**ఆత్మకూరు(ఎం), జూన్ 29 (మనం న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ కార్యవర్గ సమావేశం బుధవారం పి ఎస్ గార్డెన్ లో మండల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అధ్యక్షతన జరిగింది. వచ్చే ఆరు మాసాలకు ప్రణాళిక రూపొందించగా జులై లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, కోశాధికారి తడ్క హరినాథ్, జిల్లా డైరెక్టర్ లు శంకర్ రెడ్డి, బిక్షపతి, ఉపాధ్యక్షులు పాశకంటి లక్ష్మీనర్సయ్య మండల డైరెక్టర్లు భాస్కర్, పద్మారెడ్డి చెర్కు శ్రీనివాస్ హాజరైయ్యారు.



# తెలంగాణ మినీ ఇండియా..!

## రాష్ట్రంలో సర్వ మత సమ్మేళన జీవనం
## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**మిర్యాలగూడ జూన్ 29 (మనం న్యూస్) :** మిర్యాలగూడ దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాలకు వస్తూ ఉపాధి పొందుతున్న వారు తమ సంస్కృతిని, సాంప్ర దాయాలను ఆచరిస్తూ తెలంగాణ ప్రాంతాన్ని మినీ ఇండియా గా మార్చారని సర్వ మత సమ్మేళన జీవన విధానాలకు కేంద్రంగా ఎదిగి ప్రత్యేకతను సాధించిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి బక్రీద్ వేడుకలకు హాజరయ్యారు.ఇదే క్రమంలో మిర్యాలగూడ మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ పాషా ఇంటికి చేరుకుని శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం పాషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జూట్ బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా గుత్తా మాట్లాడారు. సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ దానం, సాయం, త్యాగమనే మానవీయ బంధాలకు సూచిక గా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయా మతాల వారు నివాసం ఉండటంతో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అభివృద్ధికి కేంద్రంగా మారి ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందన్నారు.సీఎం కేసీఆర్ పాలనలో అన్ని మతాల ప్రజలకు న్యాయం దక్కుతుందన్నారు.కాగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం వద్ద 7.20 ఎకరాల స్థలంలో ఈద్గా నిర్మించిన నేపథ్యంలో ముస్లిం మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలలో నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఖాదర్,మాజీద్, సలీం,ఇలియాస్, రియాజ్,మస్జిద్ కమిటి బాబా,కుర్బాన్ అలీ,సర్వర్,గౌస్ బాయి, భీమ్లా నాయక్ తదితరులున్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం..!

## ప్రతి పక్షాలను విశ్వసించడం లేదు
## ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ జూన్ 29 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోనే అన్ని వర్గాలకు సామాజిక భద్రత,ఆర్థిక ఫలాల లబ్ధితో న్యాయం దక్కుతోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం కామేపల్లి కి చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు ఆ పార్టీ సీనియర్ నేత కుసుమ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బీఆర్ఎస్ లో చేరారు.కాగా వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారం చేపట్టిన బీఆర్ ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు.ఈ పాలన తీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగట్లేదని అసత్య ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదన్నారు.పార్టీలోకి వచ్చిన వారితో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రేణులకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య,సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మిర్యాలగూడ మండల వైస్ ఎంపిపి అమరావతి సైదులు,కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, దొంతిరేడ్డి వెంకట్ రెడ్డి, సల్కునూర్ ఎంపిటిసి గడ్డం రాములమ్మ వెంకన్న, పేరాల కృపాకర్ రావు,అంకెపాక రాజు,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ రాజగోపాల్ రావు, అనంతుల వెంకన్న,రామచంద్రు,గొట్టే పెద్ద సైదులు ఉన్నారు.



# లారీని ఢీకొట్టిన బస్సు

**మాడుగుల పల్లి జూన్ 29 (మనం న్యూస్) :**

నార్కెట్పల్లి అద్దంకి రహదారిపై గురువారం తెల్లవారుజామున 1:30 సమయంలో రహదారిపై ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుండి మిర్యాలగూడ వెళ్లే మార్గమధ్యలో ఎలాంటి హెచ్చరికలు, సిగ్నల్స్ , ఇవ్వకుండా రోడ్డుపై ఉంచడంతో, అదే సమయంలో హైదరాబాదు నుండి చెన్నై వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు, రోడ్డుపై ఆపి ఉన్న ఆయిల్ ట్యాంకర్ కనపడకపోవడం వల్ల ఆయిల్ ట్యాంకర్ ను వెనుక నుండి ఢీకొట్టింది. బస్సు నుజ్జు నుజ్జు బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినాయి అని మాడుగుల పల్లి ఎస్ఐ కైకలూరు నరేష్ తెలిపారు . ఈ ఘటన మాడుగులపల్లి మండ



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**భువనగిరి, జూన్ 29 (మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలోని కొత్త ఇదిఘ లో బుధవారం బక్రీదు పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈద్ ఉల్ ఆదా కార్యక్రమం లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాజా బషీర్ ఉద్దీన్, బాకయ్ తుల్లా, ఎంఏ రహీం, ఖాజా అజీమ్ ఉద్దీన్, ఫరూక్, ఇక్బాల్ చౌదరి, కాజమ్. అమీర్, సాజిద్, ఇమ్రాన్, ఆమెర్, ఇబ్రహీం, పప్పు, ఇస్మాయిల, మునీర్ తదితరులు పాల్గున్నారు.

## సాయిచంద్ అంతిమ యాత్ర లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, జూన్ 29,(మనం న్యూస్):** అకాల మరణం పొందిన తన ఆత్మీయ, చిరకాల మిత్రుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ పార్థివదేహానికి పూలమాల వేసి ,నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం.

## చందు అకాల మరణానికి చింతిస్తూ ఘన నివాళులు



**ఆత్మకూర్(ఎం), జూన్ 29 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అకాల మరణానికి చింతిస్తూ కవి, గాయకుడు సాయి చందుతో ఉద్యమ సమయంలో ఆత్మకూరుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించిన సాయి చందు ఫోటో కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, సెక్రెటరీ జనరల్ పాశం ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ యాస కవిత, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడి రామ నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, మండల ఉపాధ్యక్షులు గొడ్డేటి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తవిటీ వెంకటేశ్వర్లు, గ్రామ రైతు కోఆర్డినేటర్లు నాతి స్వామి గౌడ్, నాతి రాజు గౌడ్ మండల నాయకులు బెజ్జరబోయిన సతీష్, మజ్జిగ రాంబాబు, అబ్బ సాయిలు, తిర్మల్ రెడ్డి, చుంచు నరసయ్య పాల్గొన్నారు.

# ఎలికట్టే గ్రామంలో ఇంటింటికి బిజెపి

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్



**చిట్యాల, జూన్ 29(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్. బిజెపి మహాజన్ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల కాలంలో చేసిన సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ఎలికట్టే శక్తి కేంద్రం ఇంచార్జ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు, డోర్ స్టిక్కర్స్ అందిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతు తెలపాలని 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి. ప్రధాన మంత్రికి మద్దతు తెలపండి అని ప్రచారం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమని, కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో అంత్యోదయ స్ఫూర్తి, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి 6, 000 రూపాయల ఆర్థిక సహాయం, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల అపూర్వ వృద్ధి, ఈశాన్య రాష్ట్రాల చారిత్రక అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వంలో కొత్త శకం, రైతు సంక్షేమానికి పెద్దపీట, నారీ నారాయణి: మహిళా సాధికారత, భారతదేశ అమృతకాలం భావితరం సశక్తీకరణ, అందరికీ ఆరోగ్యకరమైన జీవితం, మధ్య తరగతికి సులభతర జీవితం, సశక్త భారతదేశం, నేడు భారతదేశంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, కరోనా కష్టకాలంలో దేశ ప్రజలకు వాక్సినేషన్, వందే భారత్ మిషన్, భారతదేశం భద్రత పటిష్టం, ఆర్టికల్ 370 రద్దు, వసుదైవ కుటుంబం, డిజిటల్ లావాదేవీలలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా భారతదేశాన్ని మన ప్రధాని నరేంద్ర మోడీ తీర్చిదిద్దాడన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్, ఎలికట్టే బూత్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి సందీప్, లింగస్వామి, చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నకిరేకల్ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిన లింగస్వామి బూత్ కమిటీ అధ్యక్షులు రావుల వెంకన్న, ఈదుల పవన్, శ్రీనివాస్, నవీన్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల సాధనకై 3న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## –సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ



**త్రిపురారం, జూన్ 29(మనం న్యూస్) :** అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి : ₹సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ₹ ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం ₹త్రిపురారం సిపిఎం మండల కమిటీ సమావేశం గోగుల ఇద్దయ్య అధ్యక్షతన₹ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, 5 లక్షల రూపాయలకు ఇవ్వాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకునే పేదలందరికీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, ఇండ్ల స్థలాల భూములను పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, గ్రామీణ క్రీడల స్థలాల పేరుతో భూమిని తీసుకోవడం సరైనది కాదని వారు అన్నారు.. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూములను ఇండ్ల స్థలాలకే కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేశారు కానీ. వాటిని లబ్ధిదారుల పంపకంలో గ్రామ సభలు నిర్వహించి,పేదలను గుర్తించి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ, నేటికీ మాఫీ చేయకపోవడం వల్ల నాలుగున్నర సంవత్సరాల వడ్డీ భారం అదనంగా రైతుల పై పడుతుందని, ఆ వడ్డీ భారాన్ని, రైతు ఖాతాలో జమ చేసి, బ్యాంకర్లు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆయన అన్నారు.కల్తీ విత్తనాలు దొరికిన షాపులను సీజ్ చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వారు అన్నారు.ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే నేడు ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని వారు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న గోగుల ఇద్దయ్య, దైద జానకమ్మ, నల్గొండ నర్సిరెడ్డి చందన బోయిన అంజయ్య ఎస్ కె జానీ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నగేష్



**ఆత్మకూరు(ఎం), జూన్ 29 (మనం న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా ఆత్మకూరు గ్రామ వీర్ల చెరువు దగ్గర ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మరియు మాజీ సర్పంచ్,కో ఆప్షన్ మెంబర్ యాస లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి అలయ్ బలయ్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి నిజాయితీకి స్ఫూర్తిగా జరుపుకునే పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా ఆశీర్వాదాల తో అందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు తొండల అనిల్ కుమార్ గౌడ్, యాస సుభాష్ రెడ్డి, లోడి మహేష్, కోరే మహేష్,దిగోజు భరత్,ఎలిమినేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య



**కేతేపల్లి, జూన్29,(మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహ్మద్ యూసుఫ్ జానీకి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు రాష్ట్ర నాయకుడు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్య ముత్తయ్య,మాజీ వార్డ్ మెంబర్ గునగంటి రాజు గౌడ్, నార్కట్ పల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెడబోయిన నాగరాజు యాదవ్,చిట్యాల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారపు గణేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు సమ్మెట నాగరాజు గౌడ్,చింతా పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో పలు రైళ్లు హాల్టింగ్



**మాలపల్లి జూన్ 29 ( మనం న్యూస్ ) :** నల్గొండ మిర్యాలగూడ గత కొంతకాలం నుంచి ఈ రెండు స్టేషన్లో రైళ్లు ఆగపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న (జెడ్ ఆర్ యు సి) నెంబర్ ఎరగని నాగన్న గౌడ్ ఈ విషయాన్ని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా సెంట్రల్ రైల్వే బోర్డు తో మాట్లాడి పనిని ఏగవంతంగా క్లియర్ చేయడం జరిగింది. నల్గొండ మిర్యాలగూడ స్టేషన్లలో హల్ట్ చేసేందుకు రైల్వే బోర్డు అంగీకరించి. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ వివేక్ కుమార్ ఆ రైళ్లను ఆయా సెషన్లో ఆపాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్య ( ఐ ఎన్ టి యు సి) స్టేట్ కౌన్సిల్ నెంబర్, ఎంపీ ఉత్తమ కుమార్ రెడ్డి మరియు జెడ్ ఆర్ యు సి నెంబర్ ఎర్రగాని నాగన్న గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సోమక్క కుటుంబానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారం



**ఆత్మకూరు(ఎం), జూన్ 29 (మనం న్యూస్)** :ఆత్మకూరు పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వృద్ధురాలు లోడి సోమక్క(90) మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు లోడి సోమక్క భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, తక్షణ సహాయం కోసం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య సహకారంతో 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, వార్డు మెంబర్ లోడి నాగమ్మ ఐలయ్య, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాశం వినోద వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ తుమ్మల నర్సి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పాశం అనంత రెడ్డి, నాయకులు పైల్ల గోపాల్ రెడ్డి, పైల్ల దామోదర్ రెడ్డి, ఎలగందుల సైదులు, శ్రీను, రాచమల్ల కృష్ణా, బీసు నరహరి, ఎలగందుల స్వామి,పాశం నిర్మల, జయమ్మ, విజయ, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తొండల అనిల్, యాస సుభాష్, లోడి రాజు, మహేష్, కోరే మహేష్, దిగోజు భరత్, ఎలిమినేటి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సాయినామస్మరణతో మర్మోగిన చింతపల్లి సాయిసన్నీధి

...తొలి ఏకాదశమి సందర్భంగా పోటేత్తేన భక్తులు ...అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసిన దేవస్థాన కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య

**చింతపల్లి జూన్ 23(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీసాయిబాబా దేవాలయం(సాయిసన్నీధీ)లో తొలి ఏకాదశమిని పురస్కరించుకొని గురువారం భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఈ మేరకు ఆలయంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి సాయినాథునికి దర్శించుకోని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవస్థాన కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య మాట్లాడుతూ....దేవాలయం..ఆధ్యాత్మికతకు ప్రతి రూపంలా అభివృద్ధి చెందుతుందన్నారు.దేవాలయంలో ముక్కోటి దైవ స్వరూపం గోవులను(350)పైగా సంరక్షించే చక్కటీ





కార్యక్రమం తీసుకోని కావాల్సిన సౌకర్యం ఏర్పాటు చేసి హిందు ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.రూ. 5 కోట్లతో అన్నదాన భవన సత్రం నిర్మించి ఆలయానికీ వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని విలేకర్లతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమిరిశెట్టి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి వూరె కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**తిరుమలగిరి జూన్ 29 మనం న్యూస్:** పట్టణంలో గురువారం నిర్వహిస్తున్న తుంగతుర్తి ప్రగతి నివేదిక సభకు మంత్రి కేటిఆర్ వస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘర్షణలు తలెత్తకుండా బిజెపి, అఖిలపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేసి తిరుమలగిరి పిఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాజాపా నాయకుడు కడెం రామచంద్రయ్య మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గం ఏం ప్రగతి సాధించిందని ఈ నివేధిక సభను నిర్వహిస్తున్నారని దుయ్యబట్టారు. కేటి ఆర్ బహిరంగ లేఖ ద్వారా తాము ప్రశ్నిస్తామని భయంతో తమను ముందస్తు అరెస్టులు చేయించారని విమర్శించారు. అరెస్ట్ చేయబడిన వారిలో పట్టణ రూరల్ అధ్యక్షుడు హన్మంత్ యాదవ్, బంగారు రాజు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, వీరన్న, నర్సయ్య, మహేందర్, నరేష్, సోమయ్య, తదితరులు పాల్గోన్నారు.



# గౌడుకొండ్ల గోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వద్యే దేవేందర్ నాయక్

....మాజీ మున్సిపల్ ఛైర్మన్ దేవేందర్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ

**చింతపల్లి జూన్ 29(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని గౌడుకొండ్ల శ్రీవేణుగోపాల స్వామి వారి దేవాలయంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వద్యే దేవేందర్ నాయక్, మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహతో కలిసి గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అతి పురతానమైన దేవాలయం(800 సంవత్సరాల) కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...సమాజంలోని ప్రతి ఒక్కరూ హిందు ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. తొలిఏకాదశమి రోజున అందరూ ఉపవాస దీక్షలు తీసుకోని వైష్ణవ దేవాలయాలను దర్శించుకోవడం ద్వారా పాపలు తొలిగి అవకాశం ఉంటుం దన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాజకీయ రంగంలో ప్రవేశించడంతో పాటు ప్రజా సేవ కోసం పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ ఛైర్మన్‌తిరందాసుయ కృష్ణయ్య, ఎంపీపీ జానుయాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాశగోని వెంకటయ్య, అంకం మోహన్, శ్రీనువాస్, జమ్ముల వెంకటయ్యగౌడ్, అర్కపల్లి కృష్ణయ్య, పాలకూర్ల కృష్ణయ్య,వనం గోపి, బ్రహ్మాచారి(టైలర్), అంకం ప్రవీణ్, వడ్డే కృష్ణయ్య, పాల్గొన్నారు.



# సాయి చంద్ మరణం పార్టీకి తీరని లోటు

**వలిగొండ, జూన్ 29 (మనం న్యూస్):** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ తెలంగాణ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయి చంద్ కు నివాళులు అర్పించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి చంద్ మరణించడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవెల్లి శాంతికుమార్, సీనియర్ నాయకులు శ్రీరాముల నాగరాజు, కొండూరు వెంకటేశం, సోమనబోయిన సతీష్, పబ్బు వెంకటరమణ, ఈతప నరసింహ, ఎమ్మె లక్ష్మయ్య, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ, బల్గూరి నరేష్ రెడ్డి, పోలేపాక శ్రీశైలం, పల్లెర్ల రామచంద్రు,




పబ్బు శెట్టయ్య, మహమ్మద్ జహీర్, కౌడే కృష్ణ, పబ్బు లక్ష్మయ్య, కడమంచి కుమార్, భరణి నరసింహ, తోటకూర శ్రీధర్, రాజు, జాషువా, బోడిగే పెంటయ్య, చరణ్, ఎగ్గే రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి కుటుంబాన్ని పరామర్శించిన బీర్ల ఐలయ్య



**గుండాల, జూన్ 29(మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన విలేకరి ఆవుల సాయి ప్రసాద్ నాయనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి వీరసరపు యాదగిరి పిఎసిఎస్ ఛైర్మన లింగాల బిక్షం పొడిచేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నది లో పుణ్య స్నానాలు ఆచరించిన ప్రజాకోటి



**నాగార్జునసాగర్, జూన్ 29 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కృష్ణా నదిలో ప్రజా కోటి పుణ్య స్నానాలు ఆచరించినారు భక్తులతో కృష్ణానది కిటికీడలాడినది. గురువారం నాడు తొలి ఏకాదశి పురస్కరించుకుని కృష్ణా నది వద్ద స్నానాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ,ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి కృష్ణ నదిలో స్నానమాడి పక్కనే ఉన్న శివాలయాల్లో పూజలు , అభిషేకాలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు

## అరుణాచలగిరి యాత్రకు ఆర్‌టిసి

**సూర్యాపేట టౌన్ జూన్ 29 మనం న్యూస్:** జూలై 2 ఆదివారం ఉదయం సూర్యాపేట టిఎస్ ఆర్‌టిసి కొత్తబస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ అరుణాచలగిరి ప్రదర్శన సిద్దంగా ఉన్నట్లు డిపో మేనేజర్ గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట పరిసర ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని ట్యాక్సీలతో కలుపుకుని ఒక్కో ప్రయాణికుడికి రూ. 3, 500లు నిర్ణయించామని, ఆదివారం ఉదయం సూర్యాపేట నుండి బయలు దేరుతున్న బస్ కాణిపాకం చేరుకుని, సోమవారం అరుణాచలానికి చేరుకుంటుందని, గోల్డెన్ టెంపుల్‌కు చేరుకుంటామని, అనంతరం మంగళవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకుంటామని, పూర్తి వివరాలకు చరవాణి సంఖ్య: 9959226306, 7988650325 లను సంప్రదించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత



**తుంగతుర్తి జూన్ 29 మనం న్యూస్:** మండల పరిధిలోని గానుగు బండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయని పాపయ్య ఇటివల ఆనారోగ్యంతో మృతి చెందటంతో, మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించి సహాయం కింద క్వింటా బియ్యాన్ని ఆ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రరెడ్డి, ఎంపిపి గుండగాని కవిత, శ్రీను, పరమేష్, రమేష్, ప్రవీణ్, శ్రీహరి, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవాలయాలలో తొలిఏకాదశి పూజలు

**హుజూర్‌నగర్,జూన్29,మనంన్యూస్:** పట్టణంలోని శ్రీ షిరిడిసాయి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా గురువారం అర్చకులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రత్యేకపూజలు నిర్వహించి, హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలిఏకాదశి పండుగలకు ఆది తెలుగు సంవత్సరంలో అన్ని పండుగలను వెంటపెట్టుకొచ్చే తొలిఏకాదశి విశిష్టతను తెలిపారు. అనంతరం బాబా మందిరంలో ప్రాతఃకాల సమయంలో హరతి, అలంకరణ, విశేషపూజ, మంత్రపుష్ప నిరాజనం తదుపరి మహిళ భక్తుల చే విష్ణు సహస్ర నామ పారాయణం పటించారు. తదుపరి మధ్యాహ్న హరతి, తీర్థప్రసాదములు, అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు త్రిపురమళ్ళ అంజయ్య, సెక్రటరీ



ఓరుగంటి నాగేశ్వర్‌రావు, ట్రెజరర్ తౌడుపునూరి శేఖర్, త్రిపురమళ్ళ నాగలక్ష్మీ, ఓరుగంటి రాజ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, కళ్యాణి, వంకాయల పద్మ, లక్ష్మీ, సీత, వసంత, లక్ష్మీ, జాన్సి, పద్మశ్రీలక్ష్మీ, భక్తులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో.... తొలిఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం



మందిరంలో ఉన్న శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయలకమిటీ చైర్మన్ పుట్ట బక్కయ్య, మండలి వెంకయ్య, రావుల ముత్యాలు, రాము, కృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# యువకునిపై కత్తితో హత్యయత్నం

జనం చూస్తుండంగానే విచక్షణ రహితంగా దాడి
ఘటనకు పాత కక్షలే కారణమంటున్న పోలీసులు
క్లూస్ సేకరించిన ఖాకీలు

**సూర్యాపేట జూన్ 29 మనం న్యూస్:** సూర్యాపేటలో గురువారం ఒక్కసారిగా కుడకుడ రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని బేకరీ వద్ద ముగ్గురు యువకులు ఒక్కసారిగా మరో యువకునిపై కత్తులతో దాడి చేసి విచక్షణ రహితంగా బండరాళ్లతో మొదిన సంఘటన చోటు చేసుకుంది. హత్యయత్నానికి గల కారణాలు పాత కక్షలేనని సిఐ రాజ శేఖర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన చీకూరి సంతోష్ తన పని నిమిత్తం కుడ కుడ రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహ సమీపంలో బేకరీ దుకాణం వద్ద ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా సంతోష్‌పై వెంట తెచ్చుకున్న కత్తులతో దాడికి పాల్పడ్డారు. అక్కడే ఉన్న స్థానికులు 3గురు యువకులను ఆపివేయడంతో సంతోష్ ప్రాణాలతో బయటపడి స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన సిఐ వెంటనే ఎస్సై సైదులు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని, హత్యయత్నానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం





చేసుకుని, క్లూస్ సేకరించారు. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం 2021 సంవత్సరంలో సంతోష్‌కు దాడికి ప్రయత్నించిన నిందితులకు గొడవలు ఉన్నాయని, దీనిని మనసులో పెట్టుకుని ఈ హత్యయత్నం చేశారని పేర్కొన్నారు. నిందితులు పరారీలో ఉన్నారని, త్వరలో పట్టుకుంటామని సిఐ తెలిపారు.

# ఘనంగ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

**నకిరేకల్,జూన్ 29,(మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పుట్టినరోజు సందర్భంగా వివిధ హోదాలో ఉన్న నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీతో నినాదాలు చేసుకుంటూ తన నివాసానికి చేరుకొని నేతి విద్యాసాగర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఆనంతరంనకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకకు హజరై కేకు కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ , మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించి సహాయం అందజేసిన బిర్లా ఐలయ్య

**గుండాల,జూన్ 29 (మనం న్యూస్):** మండలంలోని తురకలశాపురం, సీతారాంపురం గ్రామాలలో వివిధ కారణాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాలను గురువారం రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు తురకల షాపురం గ్రామానికి చెందిన నరముల సోమన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త చుక్కా యాదగిరి కి తాడిచెట్టు పై నుండి కిందపడి గాయాల పాలైన పొన్నగాని నరేందర్ కు పిడుగుపాటుకు 34 మేకలు మృతి చెందిన కుటుంబం సత్తయ్య లింగమల్లుకు శిఖరాంపురం గ్రామానికి చెందిన మచ్చ సోమిరెడ్డి ఇంటి రేకులు ఈదురు గాలులకు కొట్టుకపోవటంతో వారి వారి వ్యక్తులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు అనంతరం మండలంలోని అనంతరం గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి బీర్ల ఫౌండేషన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు ఈరసరపు యాదగిరి పిఎసిఎస్ చైర్మన్ లింగాల



భిక్షం రాజరత్నం రెడ్డి రవికుమార్ అన్నపర్తి యాదగిరి పొడిచేటి వెంకన్న జోగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## రవీంద్ర భారతిలో ఎంపీవో దార శ్రీనివాస్‌కి సన్మానం



**నాగారం, జూన్29(మనం న్యూస్):** తెలంగాణ బాషా సాంస్క ృతిక శాఖ మరియు శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు 102వ జయంతి సందర్భంగా నంది అవార్డు గ్రహీత డాక్టర్ కోదాటి అరుణ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో నాగారం మండల పంచాయతీ అధికారి, కవి రచయిత దారా శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా ఆయనను మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈకార్యక్రమంలో పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, రిటైర్డ్ ఐఏఎస్ డి. చక్రపాణి, తెలుగు బాషా సాంస్క ృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, దైవజ్ఞశర్మ, మానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రరావు, కార్యదర్శి రఘుశ్రీ, పాల్గొన్నారు.

## సాయిచందుకు ఘనంగా నివాళులు



**నాగారం, జూన్29(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మన్ పుట్ట సాయిచందుకు ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందగా గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి వ్యక్తపరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని కోల్పోయిందని అన్నారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర కోసం పల్లె పల్లెకు పాటలు పాడుతూ పల్లెల్లో ఉన్న ప్రజలను కదలించిన గొప్ప కళాకారుడని అన్నారు. జనం గుండెల్లో ఆటపాటలతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వ్యక్తిని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు బోయిని లింగమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు బండగొర్ల ఎల్లయ్యయాదవ్, పాముకుంట్ల ఎల్లయ్యగౌడ్, బొమ్మగాని నాగయ్య, బట్టు కొమిరెల్లి, యుగేందర్, అనిల్, గంట మల్లేష్, సోమేష్, కృష్ణ, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్



**చింతపల్లి జూన్ 29(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల రిజర్వాయిర్ ఎదురుగా నెలకొన్న ఈద్గా మైదానం వద్ద బక్రీద్‌ను పురస్కరించుకొని ముస్లీం సోదరలందరూ గురువారం దర్గా వద్దకు చేరుకోని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ....ప్రతి ముస్లీం సోదరులంతా నిత్యం ఐదు సార్లు నమాజ్ చేయడం ద్వారా మానసీక ప్రశాంతత లభిస్తోందన్నారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైనా ఇస్మాయిల్‌ను బలి ఇవ్వాడానికి సిద్ధమవుతాడు. ఈ సంప్రదాయాన్ని స్మరిస్తూ..ముస్లీం సోదరులుబక్రీద్ పండుగను నిర్వహించుకోవడం జరుగుతోంది.

# 'పేద రెడ్లను' కాపాడాలి : నూనె వెంకట్ స్వామి



**చిట్యాల, జూన్ 29(మనం న్యూస్):** 6 వ శతాబ్దం నుండి 10 వ శతాబ్దం వరకు దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన 'రాష్ట్ర కూటులే'... తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో రెడ్డి రాజులుగా పరిపాలన సాగించారు. కాకతీయుల సామ్రాజ్యం పతనావస్థలో అద్దంకి రాజధానిగా ప్రోలయ వేమారెడ్డి స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నాడు. 17 వ శతాబ్దం నాటికి పానగల్, గద్వాల, మునగాల లాంటి సంస్థానాలు రెడ్డి రాజుల ఆధీనంలో ఉన్నట్లు చారిత్రిక ఆధారాలు తెలుపుతున్నాయి. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 1847 లో పోరాడి ఉరితీయబడ్డ పోలెగాళ్ళ రాజుల సమూహానికి నాయకుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1857 లో జరిగిన ప్రధమ స్వాతంత్ర్యోద్యమ పోరాటానికి స్ఫూర్తి దాయకమయ్యాడు. కాకతీయుల, నిజాం మరియు గజపతుల రాజ్యాలలో అన్నిచోట్లా, అన్ని ప్రాంతాలలో గ్రామ పరిపాలన అధికారులుగా పటేళ్ళుగా రెడ్డి సామాజిక తరగతి ముఖ్య సమస్త పరిపాలనలో ముఖ్య భూమిక పోషించింది.చరిత్రలో ఎంతటి రెడ్డి సామాజిక తరగతి కీలక భూమిక పోషించినా, బ్రిటీష్, భారత ప్రభుత్వాలు తెచ్చిన భూసంస్కరణలు, వ్యవసాయంలో తెచ్చిన సంస్కరణల వలన రెడ్డి సామాజిక తరగతిలో వివిధ తరగతులుగా ఏర్పడ్డారు. పేద,మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, ధనిక, భూస్వాములుగా మారిపోయారు. చివరికి నూటికి 30 శాతం మంది నిరుపేదలు ఏర్పడ్డారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్నవారు కూడా గణనీయంగా ఏర్పడ్డారు. వీరి అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం 'పేద రెడ్లకు' రెడ్డి బంధు పథకంతో ఆదుకోవలసిన ఆవశ్యకత ఉంది. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో రెడ్లు మొత్తం జనాభాలో గణనీయమైన సంఖ్య అంటే 12 శాతం ఉంటారు. ఇది తెలంగాణ జిల్లాలో కూడా విభిన్నమైన, వైవిధ్యంతో కూడుకుని ఉంటుంది. సామాజిక అభివృద్ధిలో భాగంగా రెడ్లలో పేదలుగా ఉన్న 30 శాతం మంది ప్రజలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పాలవర్గాల మీద ఉందని, వివిధ పథకాల ద్వారా వీరిని అభివృద్ధి పర్చాలని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలోని భువనగిరి మెయిన్ రోడ్డులో ఉన్న ఆఫీసులో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశానికి 'నర్రా సుదర్శన్ రెడ్డి గారు' అధ్యక్షత వహించారు. సమావేశంలో పలు అంశాలను చర్చించి, ఏకగ్రీవ తీర్మానాలను విడుదల చేశారు.ఈ సమావేశంలో సామ రామిరెడ్డి, లెంకల పాపిరెడ్డి, నర్రా అనంత రెడ్డి, సింగిరెడ్డి యాదగిరి రెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, బుర్రి శేఖర్ రెడ్డి, బుర్రి నరసింహారెడ్డి, పిషాటి భగవంత రెడ్డి, దండా జగన్మోహన్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి, మారం చిన్నపరెడ్డి, తీగల మల్లారెడ్డి, బద్దం అంజిరెడ్డి, ముప్పా భగవంత రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, సామ మాధవరెడ్డి, ఎడమ జానారెడ్డి, ఎదుళ్ళ లక్ష్మి, అద్దెల ఉమాదేవి, దాడి అరుణ, దాసరి కృష్ణవేణి, పరమేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.ఏకగ్రీవంగా చేసిన తీర్మానాలు క్రింది విధంగా ఉన్నాయి.1) రెడ్డి సామాజిక తరగతి లోని పేదలకు రెడ్డిబంధు ఏర్పాటు చేయాలి. రెడ్డి నిరుపేదలలో దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వ పథకాలనన్నింటినీ పకడ్బంధీగా అమలు చేయాలి. 2) రెడ్డి కాలనీలలో, గూడాలలో 'రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి' భవన్ లను నిర్మించాలి.3) కేసీఆర్ ప్రభుత్వం తక్షణం రైతుల 2 లక్షల రూపాయల బ్యాంక్ ఋణాలను రద్దు చేయాలి.4) 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పెన్షన్ ఇవ్వాలి. 5) ఇండస్ట్రియల్ పార్కులను రైతుల భూములలో ఏర్పాటు చేయవద్దు.6) ధర్మారెడ్డిపల్లి, పిల్లాయ్ పల్లి కాలువల కత్వలను పునర్నిర్మించి సాగుకు నీటిని ఇవ్వాలి.7) ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం 1200 కోట్లు కేటాయించి పూర్తి చేయాలి.₹ 8) ఉదయ సముద్రం బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ట్రయల్ రన్ కాకుండా టోటల్ రన్ పడే విధంగా చూడాలి.9) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాలలో వేసిన డబ్బులు బ్యాంకులన్నీ పంట ఋణాల క్రింద తొక్కిపడుతున్నాయి. తొక్కిపట్టకుండా అవసరానికి రైతులకు ఇవ్వాలి. 10) రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ధరణిలో మార్పులు తీసుకురావాలి.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,జూన్ 29 మనం న్యూస్:**ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కోదాడ పట్టణం,కోదాడ,చిలుకూరు, అనంతగిరి, మునగాల,నడిగూడెం,మోతే మండలాలకు చెందిన 137మంది లబ్ధిదారులకు రూ.60.67లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు.ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు.సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని కొనియాడారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని అన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి నుంచి అందే సాయం ఆపథ్బంధువులా ఆదుకుంటుందని



అన్నారు.సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు,జడ్పీటీసీ లు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు నగదు బదిలీ ఎప్పుడు చేస్తారు

## జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య

మునుగోడు, జూన్ 29 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా చేసిన వాగ్దానం ప్రకారంగా గొర్రెల కాపరుల అకౌంట్లో జమ చేసిన నగదును లబ్ధిదారులకు చెల్లించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన గొర్రెల పెంపకం దారుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం ప్రభుత్వ విధానాల కారణంగా లబ్ధిదారులకు ఉపయోగపడకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన గొర్రెల పంపిణీ ద్వారా ఉపాధి పొందాలని అప్పులు చేసి డీడీలు కట్టిన లబ్ధిదారులు నెలల తరబడి గొర్రెల పంపిణీ చేయకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం రెండో విడత పంపిణీ ప్రారంభిస్తున్నామని చెప్పి ఎవరికీ ఇవ్వకుండా లబ్ధిదారులను ఇతర రాష్ట్రాలకు పంపించి అక్కడ గొర్రెలు దొరకకపోవడంతో కొనుగోలు చేయకుండానే తిరిగి వచ్చిన లబ్ధిదారులు వారు చెల్లించిన డిడిలు తో పాటు అదనంగా ప్రయాణ ఖర్చుల భారాన్ని భరించాల్సి వచ్చిందని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో లబ్ధిదారులకు ఇవ్వడానికి 93 కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ వారికి ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. వారం రోజుల్లో పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులందరికీ వారి ఖాతాల్లో ఉన్న డబ్బుల్ని వారికి బదిలీ చేయడం ద్వారా వారికి నచ్చిన గొర్రెల్ని నచ్చిన చోట కొనుక్కునే అవకాశం కల్పించాలని అన్నారు లేనిపక్షంలో మునుగోడు నియోజకవర్గంలోని గొర్రెల కాపరుల అందర్నీ కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండ శ్రీశైలం, జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్, రాష్ట్ర నాయకులు మాల్గ యాదయ్య, గొర్ల కాపరుల సొసైటీ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి, జక్కల ముత్యాలు, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తి చేయాలి



**హుజూర్‌నగర్, జూన్29, మనంన్యూస్:** అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీతారాంపురం గ్రామంలో 25డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించిన ప్రభుత్వం కేవలం 8ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది తప్ప మిగతా ఇండ్లను అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని ఇప్పటికి ముగ్గురు కాంట్రాక్టర్లు మారినప్పటికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు పూర్తి కాలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్పందించి నిధులు మంజూరు చేయించి ఇండ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం ప్రారంభించి 6సంవత్సరాలు పూర్తి అవుతున్న నేటికి పూర్తి చేయకపోవడం మూలంగా పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియడల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాముల కృష్ణారెడ్డి, పంగ గోవిందు, కదిర సత్యనారాయణరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

### త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

– ఈద్గావద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్ధనలు



**హుజూర్‌నగర్,జూన్29, మనంన్యూస్:** త్యాగనిరతికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా జరుపు కున్నారు. పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముక్తిమహ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ.... అందరూ సోదరభావాన్ని అనుసరించాలని శాంతి, సహనంతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని, త్యాగం, భక్తి, విశ్వాసానికి శాంతి విశ్వ మానవ సౌభ్రాతృత్వనికి ప్రతీకగా ఏర్పడిందే బక్రీద్ పండుగ అని ఈ సందర్భంగా ప్రార్ధనల్లో ముస్లీం సోదరులకు వివరించడం జరిగింది. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికిఒకరు అలింగనం చేసుకుని పండుగ శుభాకంక్షలను తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు ఎండి. అజిజ్‌పాషా, ఎస్‌కే. బాజీఉల్లా, అబ్దుల్‌మజీద్, ఆస్మానసీర్, మన్సూర్‌అలీ, ఎస్‌కే. సైదామేస్త్రీ, ఖయూం, రసూల్, ఇబ్రహీం, రజాక్‌బాబా, మీరా, రహీం, నయూం, లతీఫ్, రౌఫ్, జానీపాషా, మోహిన్, సిరాజ్, యూసుప్, భాషా, మౌలాలి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

### సాయి చందు ప్రజా చైతన్య గొంతుక..!

**ఆయన ఆకస్మిక మరణం విషాదం..! ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ జూన్ 29 (మనం న్యూస్) :** తన పాటలతో రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి నింపిన తెలంగాణ ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం విషాదం,విచారకర మని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.తన ఫామ్ హౌస్ లో గుండె పోటుకు గుర్రై కేర్ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. కాగా ఇదే విషయమై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు గురువారం ఉదయం హైదరాబాద్ గుర్రంగూడ కు చేరుకుని సాయి చందు పార్ధీవ దేహానికి మంత్రి హరీష్ రావు,ఇతర నేతలతో కలిసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు, ప్రజలను చైతన్య పర్చడమే లక్ష్యంగా సాయి చందు పోరాటం సాగిందన్నారు.ఎంతో భవిష్యత్ కలిగిన సాయి చంద్ హఠాన్మరణం బాధ కలిగిస్తోందన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.